ఈ వారం ఈ శీర్షికలో కథల ఎన్నికల గెస్ట్ ఎడిటర్ : శ్రీ వారాల కృష్ణమూర్తి



"సాహిత్యానికి ఓ ప్రయోజనం ఉండి తీరాలనే వాదం నాది. అయినా ఆ దృష్టిని పక్కకి మరల్చి, రాయాలనే తపన, ఉత్సాహం ఉన్న కొత్త రచయితల కలాల్లోని ఆవేశాన్ని బేరీజు వేసే ప్రయత్నం చేశాను. కొన్ని వందల కథల్లో ఎవరికీ అన్యాయం జరక్కూడదని మూడుసార్లు పరిశీలించి 'పోలిక', 'అస్పృశహస్తం' ఈ రెంటిని ఎంపిక చేశాను. నా ఈ ఎన్నిక ఎటువంటిదో మీరే చెప్పాలి"

"నాగురించి ఏంచెప్పుకోగలను? నన్ను రచయితగా తీర్చినది శ్రీ శీలావీర్రాజుగారినీ, నచ్చిన కవి శ్రీశ్రీ అనీ, అభిమానకథకులు శ్రీ తారా, రావిశాస్త్రిగార్లనీ తప్ప!" ఇదీ, అరవై కథలు మూడునవలలు, ఓ అరడజను నాటికలు పైగా రాసి ఎన్నో బహుమతుల్ని గెల్చుకున్న రచయిత, నటుడు శ్రీ వారాల కృష్ణమూర్తివెలిబుచ్చిన అభిప్రాయం.

ఇక కథాస్వాదన కానీయండి మరి!!

# పేరు మీరేపెట్టండి

**అనేక పత్రికలు, నవలలు చదివే మీలోని ఊహాశక్తిని ఉపయోగించండి. ఈ కింది కథ చదివి దానికి ఏ పేరు పెడితే బావుంటుందో ఊహించి కింది బాక్సులో మీరే రాయండి,**

"టక్... టక్!" మనే చప్పుడు నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వినవచ్చింది.

శ్రీవారి కొరకు ఎదురుచూస్తున్న సంకీర్తన చదువుతున్న పుస్తకం అక్కడ పెట్టి వెళ్ళి తలుపులు తెరిచింది. విసురుగా లోపలికి దూసుకువచ్చారిద్దరు. నల్లగా, కండలు తిరిగిన శరీరంతో మోటుగా ఉన్నారు. "ఎవరు కావాలి?" భయంగా అడిగింది.

"నువ్వే!" భయంకరంగా నవ్వుతూ, ఆమె అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు వెనక్కి విరిచి బయటకు లాక్కొచ్చాడొకడు. బయట ఉన్న టాక్సీలో డ్రైవింగ్ ముందు కూర్చున్నాడు మరొకడు. మొదటతను సంకీర్తన చేతులలాగే పట్టుకుని, మరొకచేత్తో టాక్సీ తలుపులు తీసాడు, ఆమెను లోపలికి తోయడానికి. అదే అవకాశమనుకొని గాట్లుపడేట్టు అతనిచేతిని కొరికి రోడ్డుకి అడ్డంగా పరుగెత్తింది సంకీర్తన. వెంటపడ్డారిద్దరూ.

సమయం సరిగ్గా రాత్రి పదకొండవుతోంది. వాళ్ళిద్దరూ వెంబడిస్తుండగా భయంతో, అలా అరగంటదాకా పరుగెట్టి... పరుగెట్టి ఊపిరి తీసుకోవడానికి ఒకే ఒక సెకను ఓ చెట్టుకింద ఆగింది.

అంతే! రెండు బలమైన చేతులు ఆమె భుజాలమీద పడ్డాయి. ఆలస్యం చేయకుండా చీర లాగి అవతల పడేసారు వాళ్ళు. కెవ్వుమని అరిచింది సంకీర్తన. వికటాట్టహాసం చేసారిద్దరు. మళ్ళీ నోట్లో గుడ్డలుకుక్కారు.

ఒకడు ఎత్తుపల్లాల్ని ముద్దు పెట్టుకుంటుంటే, మరొకడు బొడ్డుమీద ముద్దాడి జాకెట్‌ని పీలికలుగా చింపేసాడు. దురదృష్టంకొద్దీ ఆరోజు బ్రా కూడా వేసుకోలేదు సంకీర్తన. అందుకే బయటపడ్డ వక్షాల్ని చేతుల్తో కప్పేసుకుంది. రెండుచేతుల్తో అదిమిపట్టి క్రింది పెదవిని కొరికాడొకడు. మరొకడు ఆమె సన్నని నడుంపై, బలమైన చేతుల్ని వేసి బలంకొద్దీ లోపలి లంగాని లాగబోయాడు... !

తర్వాతేముంది కరెంటు పోయింది. ఆతృతగా సినిమా చూస్తున్న ప్రేక్షకులు నిరాశగా తలలు వాల్చేసారు వెనక్కి.

**- ఎనుగంటి వేణుగోపాల్**

(జగిత్యాల)

*స్రవంతి నెం: 16లో ఈశీర్షికలో ప్రచురించిన కథకి రచయిత శ్రీ యం. కె. వి. సీతారామ్ పెట్టినపేరు : సెలక్షన్*

# పోలిక

పెళ్ళయిన కొత్తలోనే భర్తనుకోల్పోయి, చిన్న వయసులోనే వైధవ్యానికి గురయిన వదిన పట్ల మధుకు వల్లమాలిన జాలి, అభిమానమూను. అదీకాక అన్నయ్యను ఆమె ఎంతగా ఆరాధించిందో అతనికి బాగా తెలుసు. అందుకనే మళ్ళీ పెళ్ళిచేసుకోకుండా, కనీసం పుట్టింటికయినా పోకుండా వయసుచిన్నదే అయినా ఇంటి బాధ్యతలు పంచుకుంటూ ఉండిపోయింది. ఆమెనే కన్నతల్లిలా చూసుకుంటున్నాడు మధు.

కాని ఈ మధ్య వదిన ఎందుకో తనను తప్పించుకు తిరుగుతున్నట్లు అన్పించింది అతనికి. భార్యా, పిల్లలు ఉన్నాసరే "వదినమ్మా", అంటూ ఆమె సమక్షంలోనే చాలాసేపు గడుపుతాడు. అలాంటి వదినమ్మ ముభావంగా ఉండడానికి కారణం ఏమిటా అని ఆలోచిస్తూ సతమతమౌతున్నాడు మధు.

ఇటు అతని వదిన పరిస్థితి అలాగే ఉంది. మొదట్లో సరిపెట్టుకుందికాని, ఈ మూడేళ్ళలోనే ఎంత ఎదుగుదల. మధు అచ్చం అన్న పోలికే, మాటతీరు, ప్రవర్తన అన్నింటిలోనూ అనుక్షణం ఆయననే గుర్తుచేస్తూ, అనుక్షణం గౌరవంతో "వదినమ్మా" అంటూ తన సమక్షాన్ని కోరుకునే మధును తట్టుకోలేకపోతుందామె. ఇంత చిన్నవయసులో ఇన్నాళ్ళు కోరికలను తట్టుకుని రావడం కష్టమే. మధు తనకు తెలియకుండానే ఆమెలో కలిగిస్తున్న సంచలనాన్ని "బాబూ" అని పిలిచిన నోటితో ఎలా చెప్పగలదు. తను 'వెళ్ళిపోతానంటే' ఇంటిలోని ఏ ఒక్కరూ ఒప్పుకోవడంలేదు. అందుకనే ఆడపడుచుకు 'ఉత్తరం రాసింది- వచ్చి నన్ను తీసుకుపో' అని. తానిక్కడనుండి తొలగిపోవడంకోసం తన 'బాబు' పై "నింద" వేసింది. మధు ఎంత బాధపడ్డాసరే తప్పదు. మధు అక్క వచ్చేది రేపే. తెలారింది. ఆలోచనలతో మధు ఆ రాత్రి నిద్రపోనేలేదు.

"తల్లిలాంటి వదినపై చేయి వేసుకోవడానికి నీకు మనసెలా ఒప్పిందిరా-మూర్ఖుడా" అన్న అక్క మాటలతో ఆలోచిస్తున్న మధు ఈ లోకంలోకి వచ్చాడు. అసలే బాధతో కుమిలిపోతూ ఉంటే ఇంతలో ఇదొక నిందా! వదిన నాకు అమ్మ. నా తల్లిని నేను కోడతానా అతడింకా ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే అతని అక్క "ఇంత జరిగాక వదినను ఇక్కడ ఉంచదలచుకోలేదు. నువ్వేమనుకున్నాసరే, వదినను నాతో తీసుకువెళ్తున్నాను" ఇలా చెప్పడమేమిటి, వచ్చినంత వేగంగానూ వదినతో అదృశ్యమయిందామె

విలవిలలాడుతున్న మనసుతో కళ్ళు వత్తుకుంటూ ఇల్లుదాటిన వదినను, మొద్దుబారిన మనసుతో అతడు గమనించలేదు. వదిన వేసిన నిందతో రెక్కలుతెగిన పక్షిలా గింజుకుంటున్న